పెద్దపల్లి -కునారం ఆర్వోబీ పూర్తి కావాలి

- నెల రోజుల్లో పెండింగ్ భూ సేకరణ సమస్య పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్

పెద్దపల్లి, ఆగస్టు16: ఏడాదిలోగా పెద్దపల్లి –కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతో కలిసి పెద్దపల్లి –కూనారం ఆర్వోబీ నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం రూ.119. 50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఆర్వోబీ నిర్మాణ పనులు సాగుతున్నాయని చెప్పారు. ఆర్వోబీ నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈఈ భావ్ సింగ్, అధికారులు, పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లా....

రామగిరి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగిరి ఖిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. రామగిరి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, ఖిల్లా చరిత్ర, ప్రాముఖ్యత తదితర అంశాలపై ఆరా తీశారు. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. డీఎఫ్‌వో శివయ్య, పీఆర్‌ఈఈ గిరీశ్ బాబు, రామగిరి తహసీల్దార్ రాంచందర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుకింగ్

సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరాకు ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియ ఈనెల 17 నుంచి ప్రారంభమవుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్‌ల నుంచి సాండ్ టాక్సీ (మన ఇసుక వాహనం) విధానం ద్వారా పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో https://tgmiv.cgg.gov.in వెబ్‌సైట్‌లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల్లో డెలివరీ చేయనున్నట్లు వివరించారు. టన్ను ఇసుకకు ఓదెల, కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి రూ. 1900, పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి రూ. 2100, జూలపల్లి, ధర్మారం మండలాలకు రూ.2100, పెద్దపల్లి, ఎలిగేడు మండలాలకు రూ. 1750, సుల్తానాబాద్ మండలానికి రూ.1100లకు సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్‌ను కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేశామని తెలిపారు. బుకింగ్‌లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నంబర్ 08728-223310,08728-223318లో సంప్రదించాలన్నారు. వివరాలకు ఇన్‌చార్జి అధికారి కే శ్రీనివాస్ 95159 77538లో సంప్రదించాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, TAMTAM NAGESH, S/o. PAMASUBBAIAH, Age: 32, Occ: Business, H.No. 5-38/1, Begumpet, Mdl: Ramagiri, Dist: Peddapalli, All that the port and parcel of open plot in Sy.No. 192/A/a/2/1 to an extent 183.33 Sq.yards equal to 153.28 Sq.Meters, Bounded by, situated at Rangampalli Locality of Peddapalli Municipal, Mandal Peddapalli, Dist: Peddapalli, within Registration District Karimnagar and Sub District Peddapalli, లో కల ఈ హద్దులు.

తూర్పు : 30'-0' wide road
పడమర : open plot no. 11
ఉత్తరం : open plot no. 19
దక్షిణం : open plot no. 17

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి పద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, Hanifa wife of Shaik Asif, Age: 33 years, Occ: Business, H.No.2-1-334/c/1, Banderikunta Peddapalli, Peddapalli Dist, situated at Turukalamaddikunta Revenue village of Grama Panchayat Turukalamaddikunta mandal parishad Peddapalli Zilla parishad Peddapalli District Peddapalli within Registration dist Karimnagar Sub District Peddapalli All that port of open plot in Sy.No. 558 out of which an extent of 360.77 Sq.yards eq to 301.64 Sq.meters, in bounded by, లో కల ఈ హద్దులు.

తూర్పు : Land of Vilasagaram Komuraiah and Land of Mukkera Laxmaiah
పడమర : 15'-0" wide road
ఉత్తరం : open plot of Mohammad Minhaj Afzal
దక్షిణం : open plot of Masrath Begum

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి పద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రామగుండం హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌ను సస్పెండ్ చేయండి

కోల్‌సిటీ, ఆగస్టు 16: రామగుండం నగర పాలక సంస్థలో ఓ కాంగ్రెస్ కార్పొరేటర్ అండదండలతో అవకతవకలకు పాల్పడుతున్న హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, మొత్తంగా అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసిన పారిశుధ్య విభాగానికి చెందిన కార్మికులకు వేతనాలు ఇప్పించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దెల దినేశ్, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ గౌస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి ఫిర్యాదు చేశారు. రామగుండం నగర పాలక సంస్థ అవినీతికి కేంద్ర బిందువుగా మారిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున పారిశుధ్య విభాగంలోని విజయ్ అనే కార్మికుడు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ వేధింపులు భరించలేకపోతున్నానంటూ ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకునే సంఘటన బాధాకరమన్నారు. ఇంత జరిగినా సదరు హెల్త్ అసిస్టెంట్‌పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు ప్రైవేట్ వైద్యశాలలు బంద్

పెద్దపల్లి, ఆగస్టు16: కోలకత్తాలో మహిళా డాక్టర్‌పై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా పెద్దపల్లిలోని ప్రైవేట్ దవాఖానలు 24 గంటలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఏ పెద్దపల్లి అధ్యక్షుడు డాక్టర్ రేగళ్ల రమాకాంత్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం ఉదయం 6 నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు ప్రైవేట్ ఆస్పత్రులలో అన్ని వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వైద్యులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మేము చేస్తున్న శాంతియుత బంద్‌కు ప్రజలు, పేషెంట్స్ సహకరించాలని కోరారు. ఎమర్జెన్సీ అయితే ప్రభుత్వ దవాఖానను సంప్రదించాలన్నారు. ప్రెస్‌మీట్‌లో వైద్యులు ప్రవీణ్, టీవీ రావు, మల్లేశం, లక్ష్మణ్‌రావు, స్వరూప్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

ధర్మారం,ఆగస్టు16: సాయంపేట గ్రామానికి చెందిన ఆవుల ఓదెలు (40) దుబాయ్‌లో మరణించగా, బాధిత కుటుంబానికి కొత్తూరుకు చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ చేయూతనందించింది. యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు, గొర్రెల సొసైటీ మండల అధ్యక్షుడు జంగ మహేందర్ ఫోన్ ద్వారా విషయం ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్‌కు వివరించగా ఆయన స్పందించారు. దీంతో దామోదర్ యాదవ్ ఫౌండేషన్ తాత్కాలికంగా 50 కిలోల బియ్యం, నితత్యావసర సరుకులను ఓదెలు కుటుంబానికి అందజేశారు. ఓదెలు కుటుంబాన్ని నాగరాజు,మహేందర్‌తో పాటు యాదవ సంఘం నాయకులు ఆవుల రాజేశం, దారవేణి లక్ష్మణ్ పరామర్శించి ఓదార్చారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ద్వారా భారత రాయభార కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఓదెలు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చేలా యాదవ సంఘం కృషి చేస్తుందని బాధిత కుటుంబానికి వారు భరోసా ఇచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

రామగిరి, ఆగస్టు 16: అనారోగ్యంతో బాధపడుతూ పలు కార్పొరేట్ హాస్పిటళ్లలో వైద్యం చేయించుకొన్న మండలంలోని 18 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో ప్రభుత్వం నుంచి రూ.5,67,500 విలువ గల చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలిపాక సారయ్య, వీరవేని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొట్టె సందీప్, ముచ్చకుర్తి శ్రీనివాస్, రొడ్డ సంపత్, ఈరు రాజయ్య, కార్యదర్శి శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

22న జాబ్ మేళా..

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 16 : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (పెద్దపల్లి) కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 22న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 నుంచి 32 ఏళ్ల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో ఉద యం 11 గంటలకు ఐటీఐ కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. వివరాలకు 8985336947, 8121262441 లలో సంప్రదించాలన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

పరామర్శ

ముత్తారం, ఆగస్టు 16: కాంగ్రెస్ నాయకులు బాలసాని మొగిలి ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మొగిలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నాయకులు నూనే కుమార్, గాదం ప్రవంతి శ్రీని వాస్, అలువొజు రవీందర్, చల్ల సమ్మయ్య, రామగాళ్ల మధుకర్, జంగిటీ గట్టయ్య, రవి పాల్గొన్నారు

కోల్‌సిటీ : పూజల్లో పాల్గొన్న మహిళలు

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

మంథని, ఆగస్టు 16: పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోల్‌సిటీ, ఆగస్టు 16: గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయంలో విశ్వ హిందూ పరిషత్ నగర కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు, శశిధర చార్యుల మంత్రోచ్ఛారణల మధ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ దేవతను ఆరాధిస్తూ భక్తి ప్రపత్తులతో వ్రతాలు చేశారు. ఇందుకోసం ఆలయ ఆవరణలో ఈవో ఎం.శంకరయ్య ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అలాగే స్థానిక జవహర్ నగర్‌లోని జయదుర్గాదేవి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది.

ముత్తారం, ఆగస్టు 16: ఓడేడు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కోటగిరి సరిత శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజ చేశారు. ఇక్కడ మాజీ చైర్మన్ మ్యారేడుగొండ సమ్మయ్య, మొగిలి కిరణ్ , తీగల సత్యనారాయణరావు, ఐతే రాజు, తీగల శ్రీనివాసరావు, రాజేశ్వర్ రావు, నరెడ్ల సంపత్, రాజయ్య, ఇరిగేసి రవీందర్ రావు, వెంకట రాజ్యం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 16: కనుకుల శివాలయంలో సామూహిక వరలక్ష్మి వత్రాలు, కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారులు ఊట్కూరి శంకర్ శర్మ, ఊట్కూరి మహదేవ్ శర్మలతో పాటు తదితరులు ఉన్నారు.

20న దివ్యాంగ ఉపకరణాల గుర్తింపు శిబిరం

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 16 : సమాజంలో దివ్యాగ పిల్లలకు పౌరులందరు చేయూతనిచ్చి వారితో మానసిక స్థైర్యం నింపాలని జిల్లా విద్యాశాఖాధికారి డి. మాధవి విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష పెద్దపల్లి, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్కో) సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఈ నెల 20న నిర్వహించనున్నట్లు తెలిపారు.పెద్దపల్లి లోని భవిత కేంద్రంలో నిర్వహించే శిబిరానికి 18 ఏళ్ల లోపు దివ్యాంగ బాలబాలికలు హాజరు కావాలని సూచించారు. శిబిరంలో భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ నుంచి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు మండల సహిత విద్యా సమన్వయకర్తలను లేదా జిల్లా సహిత విద్యా సమన్వకర్త 9246462324 మొబైల్‌లో సంప్రదించాలని కోరారు. శిబిరంలో గుర్తించిన వారికి మూడు నెలల్లో సహాయ ఉపకరణాలు అందించనున్నట్లు డీఈవో తెలిపారు.

విధులను బహిష్కరించిన వైద్యులు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 16: పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలు హత్యకు నిరసనగా శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖాన వైద్యులు దవాఖానలో విధులను బహిష్కరించారు. దీంతో రోగులకు ఏలాంటి వైద్య సేవలు అందలేదు. కేవలం అత్యవసర సర్వీసు సేవలను మాత్రమే వైద్యులు చికిత్స చేశారు. ఇక్కడ డాక్టర్ అరుణ, డాక్టర్ శిరిష, డాక్టర్ రాజు, తదితరులు ఉన్నారు.

మంథని దవాఖాన సూపరింటెండెంట్ వైఖరి దారుణం

పెద్దపల్లి, ఆగస్టు16: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహిళా కాంట్రాక్ట్ వర్కర్‌తో మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ బూట్లు తుడిపించుకోవటం దారుణమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జీ జ్యోతి అన్నారు. మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు బాధితురాలితో కలిసి జ్యోతి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. మంథని సివిల్ హాస్పిటల్‌లో పనిచేసే కాంట్రాక్ట్ వర్కర్ విష్ణుభక్తుల పూర్ణిమతో బూట్లు తుడిపించుకున్న హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. జెండా వందనం అనంతరం హాస్పిటల్‌లో అందరూ ఉద్యోగులు ఉండగా బూట్లలో ఇసుక ఉందని శుభ్రం చేయాలని సారూ ఆదేశించారని.. ఏమి చేయాలో తెలియక బూట్లు తుడిచానని, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవమానించిన సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని బాధితురాలు పూర్ణిమా కలెక్టర్‌కు తెలిపిందనన్నారు. మంథని సివిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజశేఖర్, కాంట్రాక్టర్ ఉద్యోగిని పట్ల వ్యవహరించిన తీరు అవమానకరమని ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా అధికారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళన నిర్వహిస్తామన్నారు.

ఓపెన్ డిగ్రీ అడ్మిషన్‌కు 31 గడువు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 16 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరంకు గాను ఈ నెల 31వ తేది వరకు గడువు విధించినట్లు స్టడి సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జీ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్‌ఓజా పేర్కొన్నారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశంకు ఇంటర్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్, డిప్లమ ఉత్తీర్ణులైన వారు నేరుగా అడ్మిషన్ పొందవచ్చాన్నారు.

సిరి చికిత్సకు రూ. 5వేల సాయం

జ్యోతినగర్, ఆగస్టు 16: ఎన్టీపీసీ పట్టణ పరిధిలోని జంగాలపల్లికి చెందిన కూనారపు పోశం వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె కూనారపు సిరి అనే చిన్నారి విద్యార్థి రెండు కిడ్నీలు ఫెయిల్‌తో ఆనారోగ్య భారీన పడి వైద్యచికిత్సకు దాతల సాయం ఎదురుచూడగా ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావికంటి అంజయ్య విజయలక్ష్మి దంపతులు రూ. 3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం వారి పెళ్లి రోజును పురస్కరించుకోని దంపతులిద్దరు ఇంటికి వెళ్లి సిరికి నగదు చెక్‌ను అందజేశారు.

మురుగునీటి తొలగింపు

సుల్తానాబాద్‌రూరల్, ఆగస్టు 16: మండలంలోని నారాయణపూర్(కొత్తపేట) గ్రామాల సమీపంలోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌కు రైస్ మిల్లు నుంచి వచ్చే వేస్టేజ్ మురుగు నీరు కెనాల్‌లో పెరుకుపోయి చుట్టు ఉన్న కుటంబాలకు దుర్వాసన తదితర ఇబ్బందులను వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు శుక్రవారం అధికారులు రైస్ మిల్లు యాజమానులతో మాట్లాడి జేసీబీతో నీటిని తొలగించారు. రైస్ మిల్లుకు సంబంధించిన నీటిని వదిలితే కఠిన చర్యలను తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యాదర్శన్‌రావు ఉన్నారు. సమస్యను పరిష్కరించిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంగ్ల ప్రయోగశాల ప్రారంభం

గోదావరిఖని, ఆగస్టు 16: కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంగ్ల ప్రయోగశాలనుసింగరేణి సీఎండీ ఎన్ బలరాం శుక్రవారం ప్రారంభించారు.ఆంగ్ల ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు మరింత ఆంగ్లపై పరిజ్ఞానం పెంచుకొనుటకు ఉపయోగపడుతోం దన్నారు. ఇన్ఫోటెక్ సంస్థ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో రూ. 13.55 లక్షల వ్యయంతో 20 నూతన కంపూటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, జీ వెంకటేశ్వరరెడ్డి, డీ సత్యనారాయణరావు, జీఎంలు ఎస్‌డీఎం సుభాని, ధీక్షితులు, బెనెడిట్ నికోలస్, టీ సూర్యనారాయణ, ఏజీఎం కే శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింత శారద, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 16: ఇటీవల మృతి చెందిన గోదావరిఖని సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే(హెచ్ 143) రాష్ట్ర నాయకుడు నాయిని మధునయ్య కుటుంబాన్ని శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రధానకార్యదర్శి కార్యదర్శి అస్కాని మారుతీసాగర్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మధునయ్య సతీమణి విజయకుమారి, సోదరుడు నాయిని ఓదెలు, కుమారులు నాయిని హరీష్, హరిదీప్‌లను పరామర్శించి ఓదార్చారు. ఇక్కడ పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్ పర్సన్ పుట్టమధు, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్‌గోపాల్, లాయక్ పాషా, హైదరాబాద్ యూనిట్ కార్యదర్శి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు ముచ్చకుర్తి కుమార్ ఉన్నారు.

రైస్ మిల్లులో షార్ట్ సర్క్యూట్

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 16: భోజన్నపేటలోని త్రివేణి రైస్‌మిల్లులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. సాయం త్రం వాతావరణం చల్లబడి వర్షం కురుస్తున్న సమయంలో ప్రమాదం సంభవించడం ఎవరూ అందుబాటులో లేకపోవడంతో మిల్లులోని వడ్ల బస్తాలు పెద్ద ఎత్తున మంటలు అంటుకొని కాలి బూడిదయ్యాయి. పెద్దపల్లి ఫైర్ ఆఫీసర్ కె.రాజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. మంటలు చల్లార్చడం సాధ్యం కాకపోవడంతో రామగుండం నుంచి కూడా మరో ఫైర్ ఇంజన్ తెప్పించారు. రాత్రివరకు మంటలు చేపట్టారు. ఈ ప్రమాదంలో భారీ మొత్తంలో ఆస్తినష్టం వాటిల్లి నట్లు ఫైర్ అధికారి రాజేందర్, రైస్ మిల్ యజమాని తెలిపారు. ఆస్తి నష్టం విలువ పూర్తిగా మంటలు చల్లారి పోగ మిల్లు నుంచి బయటకు పోతేగాని తెలియదని వారు పేర్కొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన పుట్ట దంపతులు

మంథని/మంథని రూరల్, ఆగస్టు 16: స్థానిక మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో జన్మించిన చిన్నారిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ శుక్రవారం ఆశీర్వదించారు. సూరయ్యపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎ నాయకుడు ఆరెల్లి కొమురయ్యగౌడ్ కుమారుడు సంతోష్‌కు పాప జన్మించగా పుట్ట దంపతులు చిన్నారిని ఆశీర్వదించడంతో శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని ఎరుకలగూడెంలో మంథని పట్టణ బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు బుద్ధార్తి రాణి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సైతం పుట్ట మధూకర్, పుట్ట శైలజలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

కమాన్‌పూర్, ఆగస్టు 16 : మండలంలోని రొంపికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు సహ